పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు





- జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లో సర్వం సిద్ధం
- అడుగడుగునా రాష్ట్ర, కేంద్ర బలగాలతో పటిష్ట భద్రత
- పోలింగ్ కేంద్రాల్లో మెరుగైన వసతుల కల్పన
- ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఈవీఎంలు, వీవీప్యాట్లు సిద్ధం చేసుకుంటున్న ఎన్నికల సిబ్బంది

బంజారాహిల్స్: శాసనసభ ఎన్నిక పోలింగ్ కోసం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల పరిధిలో అధికార యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసింది. బుధవారం మధ్యాహ్నం నుంచే యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ నుంచి ఈవీఎంలతో పాటు పోలింగ్ సామగ్రిని తమకు కేటాయించిన బస్సులలో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆయా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లారు. బుధవారం సాయంత్రం 5 గంటల నుంచే అన్ని పోలింగ్ బూత్‌లలో టేబుళ్ల ఏర్పాటుతో పాటు ఈవీఎంలు, వీవీ ప్యాట్లను ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 5.30 గంటలకు మాక్‌పోలింగ్‌తో పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఉదయం 7 గంటల నుంచి ఓటర్లను ఓటు వేసేందుకు అనుమతిస్తారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో...

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్‌కు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గంలో 134 లొకేషన్లలో 352 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 3,85,265 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 2,02,308, మహిళలు 1,82,937, ఇతరులు 20 మంది ఉన్నారు. ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు సెక్టోరియల్ అధికారులకు ఇప్పటికే నియోజకవర్గ ఆర్‌వో రవి తగు సూచనలు జారీ చేశారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో...

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 134 లొకేషన్లలో 352 పోలింగ్ స్టేషన్లకు గాను వెయ్యి మంది పోలీసులను మోహరిస్తున్నారు.

క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు	: 51
ఒక్కో క్రిటికల్ స్టేషన్‌కు ఒక పారామిలిటరీ దళం	
రూట్ మొబైల్స్	: 32
స్ట్రైకింగ్ ఫోర్స్	: 6
స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్	: 1
క్విక్ రియాక్షన్ టీమ్‌లు	: 2
ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు	: 9
స్టాటస్టిక్ సర్వైలెన్స్ టీమ్‌లు	: 9
పికెట్‌లు	: 13

ఖైరతాబాద్ నియోజకవర్గంలో...

మొత్తం పోలింగ్ బూత్‌లు	: 258
ఓటర్లు	: 2,96,014
పురుషులు	: 1,53,968
మహిళలు	: 1,42,011
ఇతరులు	: 35
పోలీసులు	: వెయ్యి మంది
ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు ఒక కానిస్టేబుల్	
క్రిటికల్ పోలింగ్ లొకేషన్లు	: 37
క్రిటికల్ లొకేషన్‌కు ఆరుగురు సాయుధ పోలీసులతో కూడిన పారా మిలిటరీ దళం	
రూట్ మొబైల్స్	: 25
స్ట్రైకింగ్ ఫోర్స్	:11
స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్	: 01
క్విక్‌రియాక్షన్ టీమ్స్	: 11
ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్	: 15
స్టాటస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్	: 12





ఈవీఎంలు, పోలింగ్ సామగ్రిని తీసుకెళ్తున్న ఖైరతాబాద్ నియోజకవర్గం అధికారులు

ప్రతి బూత్ ముందు అభ్యర్థుల వివరాలు



ఫిలింనగర్‌లో పోలింగ్ బూత్ ముందు ఏర్పాటు చేసిన అభ్యర్థుల వివరాల పోస్టర్

ఫిలింనగర్: పోలింగ్ శాతం పెంచేందుకు ఈసారి ఎన్నికల అధికారులు వినూత్న కార్యక్రమాలతో ముందుకు వచ్చారు. ఓటరు పోలింగ్ కేంద్రానికి తేలికగా చేరుకునేలా ఏర్పాటు చేశారు. గత నాలుగు వారాల నుంచి ఓటర్లను లక్ష్యంగా చేసుకొని వారికి సకల సౌకర్యాలు కల్పించే దిశలో దృష్టిపెట్టారు. పోలింగ్ స్టేషన్ ముందు అభ్యర్థుల ఫొటోలు, గుర్తులు వివరాలతో కూడిన పోస్టర్లను అంటించారు. అంతేకాకుండా ఇప్పటికే పోల్ చీటీలను పంపిణీ చేసి అక్కడికి తేలికగా చేరుకునే గూగుల్‌మ్యాప్‌ను కూడా ఏర్పాటు చేశారు.

అభ్యర్థులు ఎక్కడ ఓటు వేస్తారంటే?



దానం నాగేందర్, బీఆర్ఎస్ అభ్యర్థి



పి.విజయారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి



చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ అభ్యర్థి

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో గెలుపు కోసం మూడు ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. నెల రోజుల నుంచి ప్రచారంతో హోరెత్తించిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు బుధవారం వ్యూహాలు, ప్రతివ్యూహాల్లో నిమగ్నమయ్యారు. గురువారం ఈ ముగ్గురు అభ్యర్థులు నియోజకవర్గంలోని వేర్వేరు డివిజన్ల పరిధిలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

◆ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ వెంకటేశ్వరకాలనీ డివిజన్ బంజారాహిల్స్ రోడ్ నెం. 14లోని ఓల్డ్ వెంకటేశ్వరనగర్ బూత్ నెం. 130లో తన ఓటు వేయనున్నారు.

◆ కాంగ్రెస్ అభ్యర్థి పి. విజయారెడ్డి ఖైరతాబాద్ డివిజన్ పరిధిలోని టెలిఫోన్ భవన్ పక్కన పాఠశాల విద్యాశాఖ పోలింగ్ బూత్ నెం. 59లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

◆ బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి జూబ్లీహిల్స్ డివిజన్‌పరిధిలోని బంజారాహిల్స్ రోడ్ నెం. 2 షేక్‌పేట మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన 140వ బూత్‌లో ఓటు వేయనున్నారు.

ఘనంగా కేసీఆర్ దీక్షా దివస్

బంజారాహిల్స్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీఎం కేసీఆర్ 14 సంవత్సరాల క్రితం నవంబర్ 29న దీక్ష చేపట్టి రాష్ట్రాన్ని సాధించారు. ఈ ఘనతను మరోసారి గుర్తు చేసుకునేందుకు బుధవారం ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, బీఆర్ఎస్ సీనియర్ నేతలు మామిడి నర్సింగ్‌రావు, బోజిరెడ్డి, డి.సింహం ఆధ్వర్యంలో కార్యకర్తలు, నేతలు దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర సాధనలో కేసీఆర్ అకుంఠిత దీక్షతను ఈ సందర్భంగా కొనియాడారు. కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని పేర్కొన్నారు.



దీక్షా దివస్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

కాంగ్రెస్ నాయకుడిపై దాడి



బోరబండ పీఎస్‌లో అజహరుద్దీన్

రహమత్‌నగర్: ఎస్పీఆర్‌హిల్స్‌లోని మహాత్మానగర్‌లో మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జె.పి.జ్ఞానేశ్వర్‌పై బీఆర్ఎస్ నాయకులు దాడి చేశారు. ఈ ఘటనలో ఆయనకు గాయాలయ్యాయి. దీంతో బాధితుడు జ్ఞానేశ్వర్ బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ అజహరుద్దీన్, రహమత్‌నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర నాయకుడు భవానీశంకర్ తమ అనుచరులతో కలిసి పీఎస్‌కు చేరుకున్నారు. ఇదిలా ఉండగా జ్ఞానేశ్వర్ డబ్బులు పంచుతుండగా తాము అడ్డుకున్నాందుకే తనపై దాడి చేశాడని బస్తీకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయనకు మద్దతుగా రహమత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పీఎస్‌కు చేరుకోవడంతో కొంత సేపు పీఎస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఎస్ఆర్‌నగర్ డివిజన్ ఏసీపీ వెంకటేశ్వర్‌రావు, ఇన్‌స్పెక్టర్ విజయ్, డీఐ భూసాల్ గౌడ్, ఎస్ఐలు జమాల్, తుల్జారాం, స్వప్నారెడ్డి, మనోజ్‌లు కేంద్ర బలగాలతో బందోబస్తు నిర్వహించారు.

అంతర్ జిల్లా క్రీడాపోటీల్లో సత్తాచాటిన విద్యార్థినులు



వెంగళరావునగర్: నగరంలో ఇటీవల జరిగిన అంతర్ జిల్లా క్రీడా పోటీల్లో మధురానగర్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు సత్తాచాటారు. మొత్తం కళాశాల నుంచి 43 మంది విద్యార్థినులు 21 విభాగాల్లో పాల్గొనగా 19 విభాగాల్లో తమ ప్రతిభను కనబరిచారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్, ట్రిపుల్ జంప్, షాట్‌పుట్, జావెలిన్ త్రో, డిస్కస్‌త్రో తదితర పోటీల్లో పాల్గొని మొత్తం 57 బహుమతులు సాధించారు. అలాగే ఇంటర్ డిస్ట్రిక్ట్ ఓవరాల్ చాంపియన్ షిప్‌ను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుజాత విద్యార్థినులను అభినందించారు. తమ విద్యార్థినులను క్రీడల్లో రాణించడానికి తర్ఫీదునిచ్చిన రిటైర్డ్ పీడీ దీపక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి తమ విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్టు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

నిమ్స్‌లో వాకథాన్

లక్డీకాపూల్: మూవ్‌మెంట్ డిసార్డర్స్ సమస్యల పరిష్కారానికి నిమ్స్ యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప పేర్కొన్నారు. వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి, అవగాహన కల్పించడానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బుధవారం నిమ్స్‌లో ప్రపంచ మూమెంట్ డిసార్డర్ దినోత్సవం సందర్భంగా వాక్‌థాన్ జరిగింది. నిమ్స్ న్యూరాలజీ విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిమ్స్ డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వైద్యనిపుణులు మాట్లాడుతూ.. మూమెంట్ డిసార్డర్ సమస్యతో బాధపడేవాళ్లు శరీరంలో కదలికలు లేకుండా ఉండే ప్రమాదం ఉందని, దాని వల్ల ఆయా వ్యక్తులు తమ తమ జీవనగమనంలో స్తబ్ధత నెలకొంటుందన్నారు. ఫలితంగా ఏం చేయాలన్నా, ఎక్కడికి వెళ్లాలన్నా కదలకపోవడం రుగ్మతను ఎదుర్కొంటారన్నారు. తొలుత నిమ్స్ క్యాంపస్‌లోని ట్రామా బ్లాక్ నుండి ఓల్డ్ ఎంట్రన్స్ వరకు మూమెంట్ డిసార్డర్స్ ఉన్న రోగులకు మద్దతుగా న్యూరాలజీ, ఎలక్ట్రోఫిజియాలజీ విభాగం, న్యూరోసర్జరీ, ఫిజియోథెరపీ, నర్సింగ్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన సీనియర్ వైద్యనిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సైలెంట్ వాక్ నిర్వహించారు. ఢిల్లీ ఎయిమ్స్ నుంచి డాక్టర్ దీప్తి, ఎస్ఐఎంహెచ్ఏఎస్ఎస్ వైద్యులు డాక్టర్ రవి యాదవ్, నిమ్స్ న్యూరాలజీ విభాగాల అధిపతులు డాక్టర్ ఎస్ఏ జబీన్, డాక్టర్ సూర్యప్రభ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

ఖాజాగూడలో రూ.1.60 కోట్లు పట్టివేత

గచ్చిబౌలి: ఎన్నికల నేపథ్యంలో రాయదుర్గం పోలీసులు వాహనాల తనిఖీలో ఖాజాగూడలో రూ.1.60 కోట్లు పట్టుకున్నారు. ఇన్నోవా వాహనంలో కోటి 60 లక్షలు తరలిస్తుండగా పట్టుకున్నట్లు రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ మహేష్ తెలిపారు. ఇవి జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి అనిరుద్‌రెడ్డికి సంబంధించినవని పోలీసులు తెలిపారు.

అజహరుద్దీన్‌పై 'కోడ్ ఉల్లంఘన' కేసు

ఫిలింనగర్: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి ప్రచార గడువు ముగిసిన తర్వాత సమావేశం ఏర్పాటు చేసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహ్మద్ అజహరుద్దీన్‌తో పాటు మరో ఎనిమిది మందిపై ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో ఉల్లంఘన కేసు నమోదైంది. వివరాలివీ... జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి అజహరుద్దీన్ మంగళవారం రాత్రి 9 గంటలకు టోలిచౌకి సమీపంలోని బృందావన్ కాలనీ ప్లాట్ నెం.100 టెర్రస్‌పై కొంత మంది కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఇది నిబంధనలకు విరుద్ధమని ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ సభ్యుడు అభిషేక్ తివారి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాత్రి 9 గంటలకు ఇక్కడ సమావేశం జరుగుతున్నట్లుగా సమాచారం అందిందని దీనికి అజహరుద్దీన్ హాజరయ్యారని వెంటనే తాము ఫిలింనగర్ ఎస్ఐ గణేష్‌గౌడ్‌కు సమాచారం ఇచ్చామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసులు అక్కడికి చేరుకోగా అజహరుద్దీన్‌తో పాటు మహ్మద్‌ఖలీల్, సయ్యద్ అఫ్రోజ్, మహ్మద్ సలావుద్దీన్ అహ్మద్, షౌకత్ అలీ, ఖాన్, సయ్యద్‌రషీద్ హుస్సేని, రెహ్మాన్, ఖాసిం జునైది తదితరులు సమావేశం అయినట్లు గుర్తించారు. వీరిపై ఐపీసీ సెక్షన్ 188, 143, రెడ్‌విత్ 34, 126 ఆర్‌పీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్మికులకు వేతనంతో కూడిన సెలవు

చిక్కడపల్లి: తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం ఓటు హక్కును వినియోగించుకోవడానికి కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసినట్లు జంటనగరాల కార్మిక సంయుక్త కమిషనర్(జేసీఎల్) శ్యామ్ సుందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు వారి ఓటు హక్కు వినియోగించునే అవకాశం కల్పించాలని యాజమాన్యానికి సూచించారు. లేని పక్షంలో చర్యలు చర్యలు తీసుకుంటామన్నారు.

చిన్నారుల కోసం 'హెల్త్ ఫార్ములా'

సాక్షి, సిటీబ్యూరో: చిన్నారుల సమగ్ర ఆరోగ్యానికి దోహదపడే విధంగా 8-5-1-0 పేరిట హెల్త్ ఫార్ములాను రూపొందించినట్టు ఫ్యూచర్ ఫుడ్ ఫౌండేషన్ సీఈఓ పవన్ అగర్వాల్ తెలిపారు. మాదాపూర్‌లోని నోవోటెల్ హోటల్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ అగర్వాల్ మాట్లాడుతూ... రోజుకు 8 గంటల నిద్ర, 5 రకాల పండ్లు-కూరగాయలు ఆహారంలో భాగం కావాలని, ఒక గంట శారీరక శ్రమ చేయాలని, హానికర ఆహారం సున్నా (0)గా ఉండాలని సూచిస్తూ ఈ హెల్త్ ఫార్ములా రూపొందినట్టు వివరించారు. దీనిపై పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమగ్ర అవగాహన కలిగించాలని ఆయన కోరారు.

అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

వెస్ట్‌జోన్ డీసీపీ జోయల్ డేవిస్

బంజారాహిల్స్: ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్ల వద్ద సాయుధ బలగాలను మోహరిస్తున్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఇప్పటికే అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లు, అనుమానితులను బైండోవర్ చేశారు. పోలింగ్ స్టేషన్ల వద్ద భారీ భద్రత ఏర్పాటు చేస్తున్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లకు దారితీసే ప్రాంతాల్లో పికెట్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు బుధవారం ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెస్ట్‌జోన్ డీసీపీ జోయల్ డేవిస్ తెలిపారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.



ఫిలింనగర్ పీఎస్‌లో పోలీసులకు సూచనలిస్తున్న వెస్ట్‌జోన్ డీసీపీ జోయల్ డేవిస్

పోలింగ్ కేంద్రాలు సిద్ధం



ఫిలింనగర్‌లోని ఓ పోలింగ్ బూత్‌లో ఏర్పాట్లు చేస్తున్న ఎన్నికల అధికారులు



ఫిలింనగర్ గీతాంజలి స్కూల్ పోలింగ్ బూత్‌లో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్‌కాస్టింగ్ కెమెరా



రౌండ్‌టేబుల్ స్కూల్ పోలింగ్ స్టేషన్‌కు తీసుకొస్తున్న వీల్‌చైర్లు


బంజారాహిల్స్: పోలింగ్ బూత్‌లలో నలుగురు సిబ్బంది ఉండేలా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇందులో ఒకరు ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు అదర్ ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వర్తించనున్నారు. ఒక్కొక్కరికి ఒక్కో బాధ్యతను అప్పగించారు. ఓటింగ్‌కు ఉపయోగించే బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లు, కంట్రోల్ యూనిట్లు తదితర వాటి గురించి ఉద్యోగులకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న సిబ్బంది టేబుళ్ళు, కుర్చీలు, ఇతర సామాగ్రిని సర్దుకునే పనిలో మునిగిపోయారు. ఇదిలా ఉండగా ప్రతి పోలింగ్ స్టేషన్‌కు వీల్‌చైర్లను అందజేశారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా లైవ్ వెబ్‌కాస్టింగ్ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

రహమత్‌నగర్: స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని బోరబండ ఇన్‌స్పెక్టర్ విజయ్ పిలుపునిచ్చారు. బోరబండ పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి పేలుడు పదార్థాలు, సెల్‌ఫోన్లు అనుమతించరని.. అందుకు ఓటర్లు సహకరించాలని కోరారు. ఇప్పటికే రౌడీలను బైండోవర్ చేసి వారి ప్రవర్తనపై దృష్టి సారించామని ఆయన స్పష్టం చేశారు. ఓటు రాజ్యాంగం ప్రసాదించిన వరం లాంటిదని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు పహారా కాస్తాయని చెప్పారు. ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ రూపొందించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఇన్‌స్పెక్టర్ విజయ్


ఖైరతాబాద్ అభివృద్ధికి పాటుపడే వారిని,
మీకు అందుబాటులో ఉండేవారిని
అసెంబ్లీకి పంపించండి
వ.నం అభ్యర్థి పేరు ఫోటో గుర్తు
1 చింతల రామచంద్రారెడ్డి
2
3
4
5
6
7
పోలింగ్ తేది :
30 నవంబర్, 2023
సమయం :
ఉ. 7 గం.ల నుండి
సా. 5 గం.ల వరకు
బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వండి...ఖైరతాబాద్ రూపురేఖల్ని మనమంతా కలిసి మార్చుదాం. అధికార, ధన బలంతో కాదు ప్రజాబలంతో ముందుకెళ్తున్న నన్ను మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి
కమలం పువ్వు
గుర్తుకు ఓటేద్దాం
చింతల రామచంద్రారెడ్డి
ఖైరతాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి